www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 21-4- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

అప్పుడు కాళ్లు మొక్కిండు ఇప్పుడు

# పగబట్టిండు

**భట్టి విక్రమార్కను రాజకీయాల్లోకి తీసుకొచ్చిందే తాను.. ఇప్పుడు భట్టికి ఆ కృతజ్ఞత లేదు**

- రేవంత్‌కు సీఎం అయ్యే ఛాన్స్ ఉన్నదని అన్నాను
- ఖమ్మం టికెట్ నాకు రాకుండా కుట్ర చేస్తున్నారు
- వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** మల్లు రవికి తాను టికెట్ ఇప్పిస్తే.. టెన్ జన్‌పథ్‌లో భట్టి విక్రమార్క తన కాళ్లు మొక్కిండు అని కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్కను రాజకీయాల్లోకి తీసుకొచ్చిందే తాను.. ఇప్పుడు భట్టికి ఆ కృతజ్ఞత లేదన్నారు వీహెచ్. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బాగా కష్టపడ్డాడు. రాహుల్ గాంధీ ప్రోగ్రామ్ సక్సెస్ చేశాడు. బహిరంగ సభలను సక్సెస్ చేశాడు. అన్ని నియోజకవర్గాల్లో తిరిగాడు. కాబట్టి రేవం త్‌కు సీఎం అయ్యే ఛాన్స్ ఉన్నదని అన్నాను. ఆ మాట అన్నప్పట్నుంచి భట్టి నా మీద పగబ ట్టిండు. భట్టిని రాజకీయాల్లోకి తెచ్చిందే హనుమంత రావు. మీ అన్న మల్లు అనంత రామ్ చనిపోయినప్పుడు మల్లు రవికి టికెట్ ఇప్పిస్తే టెన్ జన్‌పథ్‌లో భట్టి నా కాళ్లు మొక్కాడు. ఇవాళ నాకు అన్యాయం చేస్తావా..? ఖమ్మం టికెట్ నాకు రాకుండా కుట్ర చేస్తున్నారని వీహెచ్ మండి పడ్డారు. భట్టి విక్రమార్కను తన తమ్ముడిలా భావించానని.. కానీ తన విషయంలో కుట్రలు చేస్తు న్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ. హనుమంతరావు ఆరోపించారు. తనను రాజకీ యాల్లోకి తీసుకొచ్చాననే కృతజ్ఞత కూడా లేదని మండిపడ్డారు. అంబర్‌పేటలోని తన నివాసంలో మధ్యాహ్నం 3 గంటల వరకు వీహెచ్ మౌనదీక్ష చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లా డుతూ.. బీజేపీకి అనుకూలంగా మాట్లాడినట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తనను ఇబ్బంది పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీనిపై సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. రాజకీయాల్లోకి తీసుకొచ్చానన్న కృతజ్ఞత భట్టి విక్రమార్కకు లేదని వీహెచ్ ఆరోపించారు. ఇప్పుడు తనకు ఖమ్మం ఇకెట్ రాకుండా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేండ్లుగా ఖమ్మం కోసం పనిచేస్తున్నా అని తెలిపారు. తనకు టికెట్ రాకుండా ఉండేందుకు బయటవారిని తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడు

## మోత్కుపల్లి నర్సింహులుకు అస్వస్థత



హైదరాబాద్ : మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అస్వస్థతకు గురయ్యాడు. బీపీ, షుగర్ లెవల్స్ తగ్గడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బేగంపేటలోని వెల్‌నెస్ హాస్పిటల్‌లో మోత్కుపల్లికి చికిత్స అందిస్తున్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో అన్యాయం చేశారంటూ నిన్న దీక్ష చేయడంతో బీపీ, షుగర్ లెవల్స్ పడిపోయాయి. ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

రుణమాఫీ చేయకపోతే ప్రభుత్వాన్ని

# రద్దు చేస్తావా?

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**హైదరాబాద్:** హామీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు వరకు గడువు పెట్టడాన్ని బట్టి చూస్తే, ఎన్నికలు దాటవేయాలనే ఆలోచన బట్టబయలు అవుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాల యంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎర్రబెల్లి మాట్లాడుతూ.. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చి ఆగస్టు నెలకు వాయిదా వేశారని అన్నారు. ఆగస్టు వరకు ఎన్నికలు పూర్తవుతాయని, ఇక అప్పుడు ప్రజలకు ఏం చెప్పినా నడుస్తుందనే ఆలోచనతో ఒక పథకం ప్రకారం ముందుకెళ్తున్నాడని విమర్శించారు. దమ్ముంటే ఆగస్టులో రుణమాఫీ చేస్తానని.. ఒకవేళ చేయకుంటే ప్రభుత్వాన్ని రద్దు చేస్తానని రాసివ్వాలని డిమాండ్ చేశారు. అయినా కాంగ్రెసోళ్లకు బాండ్లు రాసివ్వడం కొత్తేం కాదని, ఎన్నికల సమయంలో రాసిచ్చిన బాండ్ల అడ్రస్ ఎక్కడ అని మండిపడ్డారు. క్వింటాలుకు రూ.500 పంట బోనస్ ఏమైందని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారుల నుంచి ఢిల్లీకి సూటికేసులు తరలిస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. ప్రజలు కేసీఆర్‌ను ఓడించినందుకు బాధపడుతున్నారని అన్నారు. వరంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తున్నట్లు కాంగ్రెస్ సర్వేలే చెబుతున్నాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎవరి చేయి పడినా ఉరికించి కొట్టాలని, మీ పై అక్రమ కేసులు పెడితే నేను మీ వద్దకు వచ్చి కొట్లాడతానని అన్నారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని ధైర్యం నింపారు.

# 6 గ్యారంటీల అమలు పెద్ద బోగస్

- ఓడిపోయిన బిడ్డకు, వినోద్‌కు పదవులిచ్చినోళ్లు పునరావాసం గురించి మాట్లాడటం సిగ్గు చేటు
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన బండి



మిగతా 2వ పేజీలో..

# దొరసాని.. తొక్కుతా.. అంటావా

## నీ చరిత్ర ఏంటో ప్రజల ముందు బయటపెడతా

**ఆగస్టులో రుణమాఫీ చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? రేవంత్ రెడ్డికి డీకే అరుణ సవాలు**



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ నేత డీకే అరుణ సవాలు విసిరారు. మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగవు నువ్వు.. నా బాగోతం చెబుతానం టావా? నీ చరిత్ర ఏంటో ప్రజల ముందు బయటపెడతా అని మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరులోని తెలంగాణ చౌరస్తాకు రా అని సవాలు విసిరారు. నా నీతి, జాతి, డీకే సత్యారెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఒక మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు దొరసాని.. తొక్కుతా.. అంటూ చేసిన అహంకార మాటలు మానుకోవాలని హెచ్చ రించారు. నీ తల్లి, చెల్లి, నీ కూతుర్ని అడుగు మహిళ అంటే ఏమిటో చెబుతారని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల మన్ననలు పొందుతుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లాలోనే ఐదుసార్లు పర్యటించారని తెలిపారు. ఆగస్టులోగా రైతులకు రుణమాఫీ చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా..? అని ప్రశ్నించారు.

# భారతదేశ ఆధ్యాత్మిక ప్రపంచంలో జైనం విప్లవాన్ని సృష్టించింది

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** భారతదేశ ఆధ్యాత్మిక ప్రపంచంలో జైనం విప్లవాన్ని సృష్టించిందని, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వర్ధమాన మహావీరుని జయంతి (ఏప్రిల్ 21) సందర్భంగా మంత్రి సురేఖ ప్రపంచవ్యాప్తంగా ఉన్న జైనులకు శుభాకాంక్షలు తెలిపారు. అసమానతలు, అధర్మం, సామాజిక అవలక్షణాలు, అహింసతో దారితప్పుతున్న మానవ గమనం జైనం ఆవిర్భావంతో కొత్త చిగురులు తొడిగిందని అన్నారు. 24వ తీర్థంకరునిగా వర్ధమానుడు ప్రవేశించిన తర్వాతనే జైనం ఖ్యాతికెక్కిందని మంత్రి తెలిపారు. ఆధ్యాత్మిక విముక్తికి అహింస, సత్యం, అస్తేయ (దొంగతనం చేయకపోవటం), బ్రహ్మచర్య (పవిత్రత), అపరిగ్రహ (ఇతరుల ఆస్తిని కాజేయటం) అను పంచవ్రతాల ఆచరణే మార్గమని చెప్పి సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన వర్ధమానుడు ఆ తర్వాత మహావీరుడయ్యాడని, మంత్రి కీర్తించారు. వర్ధమాన మహావీరుని స్ఫూర్తితో అహింసాయుతంగా సాగిన పోరాటంతోనే ఈ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వర్ధమాన మహావీరుని బోధనలను ఆకలింపు చేసుకొని సన్మార్గంలో జీవిస్తూ, జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.



## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వక కలిసిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (నినాదం న్యూస్)** హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో శనివారం ఐటి శాఖ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను హనుమకొండ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో పరకాల ఇంఛార్జి, కూడ ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామరెడ్డి, వర్ధన్నపేట కాంగ్రెస్ ఇంఛార్జి నమిండ్ల శ్రీనివాస్, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణగూడెంలో నిధుల రికవరీకి చర్యలు చేపట్టాలి : ఎంపీడీవో

**మునగాల, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్)**: మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామపంచాయతీలో సంపద వనం ఏర్పాటు చేయుటకు అదనంగా అడ్వాన్స్ గా చెల్లించిన 1,38,480 నగదు రికవరికి చర్యలు చేపట్టాలని కోదాడ ఆర్ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ శనివారం లేఖను పంపించినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... మునగాల మండల ప్రజాపరిషత్ పరిధిలో మునగాల, నారాయణ గూడెం, కృష్ణానగర్ గ్రామపంచాయతీలలో సంపద వనాల అభివృద్ధికి సూర్యాపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి 9లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని... వాటిలో మునగాల 2 లక్షలు, కృష్ణానగర్ 4 లక్షలు నారాయణ గూడెం 3 లక్షలు కేటాయించడం జరిగిందని

అందులో నారాయణ గూడెం గ్రామ పంచాయతీ మంజూరు చేసిన మూడు లక్షలతో గ్రామ పరిధిలో గల బ్లాకులలో జంగిల్ క్లియరెన్స్, ఫెన్సింగ్, పైపులైన్ల ఏర్పాటు పనులకు1,61,520 ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన 1,38,480 మునగాల మండల పరిషత్ కార్యాలయంలో జమ చేయాలని ఎన్నిసార్లు నోటీసులు పంపినా నారాయణ గూడెం గ్రామపంచాయతీ నుండి ఎటువంటి స్పందనలేదని కావున ఆ నగదును రికవరీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోదాడ ఆర్ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ లేఖ ప్రతులను సూర్యాపేట జిల్లా గ్రామీణ అభివృద్ధికి, నారాయణ గూడెం గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డికి, ఎంపీటీసీ మిట్టగనపుల గురోజాకు, గ్రామ కార్యదర్శి కి పంపినట్టు తెలిపారు.

# ఎట్టకేలకు ఆల్ ఫోర్స్ కళాశాలకు తాళం

**– విద్యార్థి సంఘాలు ఆందోళనలు, ఫిర్యాదులపై ఆలస్యంగా స్పందించని అధికారులు**

**– విశ్వశాంతి కళాశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్న రూంకు తాళం వేసిన అధికారులు**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా మూడు బ్రాంచ్ లను తెరిచిన ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల యజమాన్యానికి ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు షాక్ ఇచ్చారు. రెండు నెలలుగా విద్యార్థి సంఘాలు ఎలాంటి అనుమతులు లేకుండానే కార్పొరేట్ కళాశాల అయిన ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను ముబారక్ నగర్ లో తెరిచారని ఆందోళన నిర్వహించిన విషయం తెల్సిందే. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు కేవలం అనుమతులు లేని జూనియర్ కళాశాలల్లో ఆల్ ఫోర్స్ ఒక్కటని అందులో విద్యార్థులను చేర్చవద్దని నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. కానీ యజమాన్యం మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే కళాశాలల విస్తీర్ణాన్ని చేపట్టింది. ముబారక్ నగర్ వద్ద నిర్మాణంలో ఉన్న భవనంలోనే అనుమతులు లేని ఆల్ ఫోర్స్ కళాశాల కొత్తగా దుబ్బలోని గిరిరాజ్ కళాశాల రోడ్డులో ఒక బ్రాంచ్, నగరంలోని పద్మనగర్ వద్ద గల విశ్వశాంతి కళాశాలలో మరో బ్రాంచ్ ఏర్పాటు చేస్తూ అడ్మిషన్లను చేపట్టింది. ఈ విషయమై ఎఐఎస్ఏ, ఎఐఎఫ్ డిఎస్ ల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ విషయంపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు మరోసారి ఫిర్యాదు చేయడంతో డిఐఈవో రవీందర్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకుని విశ్వశాంతి కళాశాలకు వెళ్లి అడ్మిషన్లు నిర్వహిస్తున్న రూంకు తాళం వేశారు. ఇటీవలే ఆల్ ఫోర్స్ యజమాన్యం నగరంలోని ముబారక్ నగరంలో బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ అంతకుముందే పెద్ద ఎత్తున హెూర్డింగ్ లు, ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టింది. ప్రస్తుతం నాలుగు ప్రాంతాల్లో ఆల్ ఫోర్స్ యజమాన్యం తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. అయితే జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి నుంచి ఎలాంటి అనుమతులు రాకుండానే పెద్ద ఎత్తున ప్రచార హెూర్డింగ్ లు, బిల్డింగ్ నిర్మాణం, మిగితా ప్రాంతాల్లో ఇతర కళాశాలల బిల్డింగ్ లు లీజుకు తీసుకుని అడ్మిషన్లు నిర్వహించడంతో విద్యార్థి సంఘాలు అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ నేపథ్యంలోనే జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి రవికుమార్ విశ్వశాంతి కళాశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్న రూంకు తాళం వేశారు.



**విశ్వశాంతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలి : ఎఐఎస్ఏ జిల్లా కార్యదర్శి**

జ్వాలఎలాంటి అనుమతులు లేకుండా విశ్వశాంతి కాలేజీ కేంద్రంగా ఆల్ ఫోర్స్ కాలేజి అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లకు పాల్పడుతున్న విశ్వశాంతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన డిఐఈవో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి విశ్వశాంతి కాలేజీకి వచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఆల్ ఫోర్స్ కళాశాల పేరుతో ప్రచారాలు ఫ్లెక్సీలు తొలగించి, ఆఫీస్ రూమ్ సంబంధించి తాళం వేయడం జరిగిందని ఎఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల తెలిపారు.

# 6 గ్యారంటీల అమలు పెద్ద బోగస్

**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** వడ్లకు రూ.500 రూపాయల బోనస్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రూ.30 వేల కోట్లను మాఫీ చేస్తామంటే నమ్మేదెవరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వానలతో కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడిసిపోతున్నాయని, గతంలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబందం లేకుండా వడ్లను కొనుగోలు చేయడానికి రూ.700 కోట్లు ఖర్చు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఆ నిధులను కూడా సమకూర్చలేని ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానంటే రైతులెవరూ నమ్మడం లేదన్నారు. జీతాలు, అప్పులు చెల్లించడానికే నెలనెలా రూ.11 వేల కోట్లను సమకూర్చలేక అపసోపాలు పడుతున్న ప్రభుత్వం వద్ద రూ.30 వేల కోట్ల రుణమాఫీ ఎట్లా చేస్తుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మోసాలు చేయడంలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ను మించి పోయారన్నారు. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో చొప్పదండి నియోజకవర్గంలోని వెలిచాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్ ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

బీజేపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన చొప్పదండి నియోజకవర్గ నాయకులకు స్వాగతం. ఈ దేశం అభివృద్ధి చెందాలంటే, పేదల బతుకులు బాగుపడాలంటే మోదీయే ప్రధానిగా ఉండాలని భావించి కరీంనగర్ లో బీజేపీని గెలిపించేందుకు సిద్దమై ఇతర పార్టీల నుండి వస్తున్న నేతలకు మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా మొన్నటి ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి గెలిపిస్తే.. అధికారంలోకి వచ్చాక నమ్మక ద్రోహం చేసింది. ఇయాళ కరీంనగర్ జిల్లాలో ఎప్పుడు వర్షం పడతదో తెల్వని పరిస్థితి. ఇతర జిల్లాల్లో వానలు పడి వడ్లు తడిసిపోతున్నయ్. అన్నారు.

## ఘనంగా సభవాట్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ కి చెందిన సభవాట్ పవన్ కళ్యాణ్ ఎస్ ఎస్ రిసార్ట్సులో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ బుజ్జి దూదు చౌహాన్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సభావట్ రామునాయక్, కడ్తాల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె. టిక్ లాల్ నాయక్, రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు టైగర్ పాండు నాయక్, పి కృష్ణ నాయక్, కె. బిచ్యా నాయక్, యు. రామస్వామి, భూపాల్ గౌడ్, కన్నబాబు, వివేక్ మిత్ర బృందం కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక ట్రాక్టర్ పట్టేవేత...




**కోదాడ,ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** అనుమతులు లేకుండా అక్రమంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుబడి చేసి ట్రాక్టర్ డ్రైవర్ మారగాని వీరయ్య పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

# గడప గడపకు పంచ న్యాయాలకు ప్రజలనుండి విశేష స్పందన

**-ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు**

**-సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):**
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మార్కెట్ రోడ్డు లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గడప గడపకు పంచ న్యాయాలు కార్యక్రమం ద్వారా పాద యాత్ర చేసుకుంటూ పంచ న్యాయాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాల పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు.పది సంవత్సరాల బిజేపి పాలన పై ప్రజలు విసుగు చెందారని బండి సంజయ్ కుమార్ గత అయిదేళ్లలో ఏమీ చేయని అసమర్థ ఎంపిగా మిగిలి పోయాడని ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మునిగి పోయిన నావ అని బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందన్న విషయం ప్రజలలో ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.కేంద్రంలో కూడా ప్రజా పాలన రావలసిన అవసరం ఉందని చెప్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తూ మార్కెట్ రోడ్డు,ప్రధాన కూరగాయల మార్కెట్, గంజి రోడ్డు,అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యుడు దన్న సింగ్,అబ్దుల్ రహేమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్,కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య,దండి రవీందర్, లాయక్,షబానా మహమ్మద్,పెద్దిగారి తిరుపతి,అస్తపురం రమేష్,బషీర్,భారీ, ఊరడి లత,ముల్కల కవిత,జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, తిరుమల,పద్మ, సలిమొద్దున్, ఆమెర్,షేహెన్నా,మోసర్ల రాంరెడ్డి, శ్రీరాముల రమేష్,సతీష్ రావు,దీకొండ శేఖర్,కిరణ్ రెడ్డి, ఇమ్రాన్ ఆశ్రఫ్, ఖలీల్, ఆంజనేయులు,మాసుం ఖాన్,మామిడి సత్యనారాయణ రెడ్డి, కటకం కృష్ణ,జిలకర రమేష్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసదుద్దీన్ గెలుపు కోసం అమెరికాలో అహ్మద్ హుస్సేన్ ప్రచారం




**కరీంనగర్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్ ):**
హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం అమెరికా లో ప్రచారం చేశారు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అమెరికాలోని చికాగో నగరంలోని ఆయేషా మస్జిద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం గులాం అహ్మద్ ప్రవాస హైదరాబాదీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రవాస హైదరాబాదులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో గులాం అహ్మద్ హుస్సేన్ పర్యటించారు. హైదరాబాద్లో ఉన్న తమ బంధు, మిత్రులకు ఫోన్ ద్వారా ఎంఐఎం పార్టీకి ఓట్లు వేయమని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జుమా నమాజ్ లో ఆయేషా మస్జీదులో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్ధనలు దువా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను త్వరలో హైదరాబాద్ చేరుకుంటానని గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు 10 రోజులపాటు తమ అధినేత గెలుపు కోసం ఎవరికి వీలైనన్ని రోజులు వారు హైదరాబాద్ వచ్చి ప్రచారం చేయాలని కనీసం పది రోజులు పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొనాలని కరీంనగర్ నగరంతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను, పార్టీ నగర, పట్టణ కమిటీల బాధ్యులను, ముఖ్య, కార్యకర్తలను, నాయకులను గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలలో యువత, విద్యార్థులు

# ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):**
ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న యువత, విద్యార్థులు, చదువుకున్న వారు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ, కామినేని మెడికల్ కళాశాల సంయుక్తంగా శనివారం నార్కెట్ పల్లి లోని కామినెన్ మెడికల్ కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో లోకసభ ఎన్నికలు ప్రారంభమయ్యాయనీ ఐదు దశలలో జరగనున్న ఎన్నికలలో ఇప్పటికే మొదటి దశ ఎన్నికలు జరిగాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ సూచించారు. ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులు, పేదలు ఓటింగ్ లో పాల్గొంటూ తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుంటున్నారనీ చెప్పారు. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంత మంది ఓటుకు దూరంగా వుండటం వల్ల ఓటింగ్ శాతం తక్కువ నమోదవుతున్నధని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్ లో తక్కువ ఓటింగ్ శాతం మాత్రమే పోల్ అవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజం నుంచి ప్రతి మనిషి ప్రతి ఫలం పొందుతున్నందున, ఓటింగ్ విషయంలో చదువుకున్న వారు, ఓటు వేయని వారు తమ వైఖరి మార్చుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు దీనిని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఓటింగ్ లో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అధికార యంత్రాంగం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ఓటర్లుగా మన వంతు భాధ్యత మనం నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలనీ సూచించారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి సీ-విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అక్రమాలపై పిర్యాదు చేయాలని కోరారు. జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుషార్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని చెప్పారు. నాయకులు అందరు ప్రజలకు సేవకులని చెప్పారు. మన రాజ్యాంగం సుప్రీం అని వివరించారు.ఎన్నికలలో వున్న కలుపును మహిళలు తమ ఓటు తో ఏరిపారేయాలనీ సూచించారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు రానివ్వద్దు

**-జడ్పీ సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 20(నినాదం న్యూస్)**
ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో ఎక్కడ తాగునీటి ఇబ్బందులకు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రేమ్ కిరణ్ రెడ్డి ఆదేశించారు. మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో రైతు వేదిక సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది. మిషన్ భగీరథ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ కెనాల్ ఏరియా లో కూడా నీటి ఎద్దడి ఏర్పడిందని ఆయన తెలిపారు తాగునీటి ఎద్దడి నివారించేందుకు అత్యవసర నిధి కింద 13 కోట్లు విడుదల చేశామని ప్రతి ఎమ్మెల్యేకు 10 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో రైతుల పంపు చెట్లను లీజుకు తీసుకొని ప్రజలకు అందించాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సకాలంలో అందించాలని మరమ్మతులుంటే వెంటనే చేయించుకోవాలని అన్నారు. వేసవిలో నిరంతంచేందుకు ట్రైల్ పాంట్. ఉభయ సముద్రంలో పుష్కరంగా అని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులను త్వరితగతన వాటిని పూర్తి చేయాలని అన్నారు ప్రతి వ్యక్తికి 150 రోజులు పనులు కనిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని అదే విధంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిషనరీ వర్క్ లో 60 శాతం కూలీలు శాతం మిషనరీ తో పని చేసుకోవచ్చని ఆయన తెలిపారు అమ్మ బడి పనులను గుర్తించి దేశంలోనే పూర్తి చేయాలని అన్నారు. లక్షలు కలెక్టర్ అమ్మతో 25వేల వరకు ఎంపీడీవో అనుమతితో పనులు చేసుకోవాలని ఆయన సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. చైర్మన్ తో పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు సమావేశంలో డి ఆర్ డి ఓ పిడి నవీన్ కుమార్ డిఎల్పిఓ రాఘవరావు ఎంపీడీవోలుశేషగిరి శర్మ. శారద. ఎంపీ ఓ పద్మ. ఏపీవో శైలజా దేవి తదితరులు ఉన్నారు.

## 24న మిర్యాలగూడలో కేసీఆర్ రోడ్డు షో విజయవంతం చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 20(నినాదం న్యూస్) :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పర్యటన ను విజయవంతం చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల, అడవిదేవలపల్లి మండలాల ముఖ్యనాయకుల లో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న అరాచకాలను, రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కేసీఆర్ కంకణబద్ధుడై ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల 24న బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ప్రారంభం కానుంది.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి పెదకోటి రెడ్డి, కొత్త మర్రెడ్డి, భీమా నాయక్, కుర్ర శ్రీను నాయక్, వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**పాలేరు ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో గత బుధవారం అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ మతోన్మాద గుండాలు చేసిన దాడిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లిలో మతోన్మాద గుండాల దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత కొద్దిరోజుల క్రితం జరిగిన ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విద్యార్థి సంఘం విజయం సాధించిందన్నారు. ఎస్ఎఫ్ఐ విజయాన్ని జీర్ణించుకోలేని ఏబీవీపీ మతోన్మాద గూండాలు ప్రతిరోజు ఏదో ఒక కారణంతో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎదురుగా నిలబడే దమ్ము లేక అకారణంగా అక్కస్సుతో విద్యార్థులను, విద్యార్థి సంఘ నాయకుల పైన దాడులు చేస్తూ యూనివర్సిటీలో గుండా రాజకీయాలను చేస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దమ్ము లేకనే ఏబీవీపీ గుండాలు దాడికి దిగడం హేయమైన చర్య అని విమర్శించారు. దాడికి పాల్పడిన వారి పైన రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు చట్టబరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, బోడ వెంకట్, శంకర్, అనిల్ మౌలానా, ప్రవీణ్, రవి, శ్రావణి, రమ్య ,నాగుంబి, భవ్య, రజిని రమ్యశ్రీ పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ ఆలయాలకు కొత్త శోభ



**జమ్మికుంట, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయానికి విశిష్టత ఉంది. ఇక్కడి హనుమాన్ దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అయితే ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కాల్వ సదాశివ రెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఆభయాంనేయస్వామి విగ్రహా ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ దేవాలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. కీఎంశేఎం కాల్వ (గుడిపాటి) రాజి రెడ్డి పేరున సతీమణి సుమతి, కుమారుడు కాల్వ సదాశివరెడ్డి స్వరూప దంపతులు రూ. లక్షా 65 వేలతో 13 ఫీట్ల ఎత్తుతో ఆభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయగా ఇటీవల శ్రీసీతారాముల కళ్యాణం సందర్భంగా విగ్రహా ఆవిష్కరణ మహెూత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కాల్వ సదాశివరెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తిశర్మ, అర్చకులు శ్రీమాన్ వెంకటాచార్యులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## బిజెపి నాయకులు మాతో వస్తె పొన్నం చేసిన అభివృద్ధిని చూపిస్తాం

**-పొన్నం ప్రభాకర్ ఒక కడిగిన ముత్యం లాంటి వారు.**
**-బండికి హిందీ రాదు, ఇంగ్లీష్ అసలే రాదు, ఇక పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ఎలా వివరిస్తాడు**
**-కోమిటి రెడ్డి పద్మకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదాం న్యూస్ ): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పలువురు నాయకులతో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ,హుస్నాబాద్ లో బిజెపి పార్టీలో చేరిన వారు పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.గడిచిన 5 ఎండ్లలో బండి సంజయ్ చేసింది కేవలం తీగలగుట్ట పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం మాత్రమే, ఆ పనులూ అరకొరగా జరుగుతున్నాయి. మా నాయకుడు పొన్నం ప్రభాకర్ కి అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతర వ్యాఖ్యలు చేయడం తెలియదు, వారు సంస్కారం కలిగిన వ్యక్తి.రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ఓటమి ఖాయం.పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ..పొన్నం ప్రభాకర్ పై వ్యాఖ్యలు చేసే బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి.ఎన్నికల అనంతరం ఎర్ర గడ్డలో బండి కి గది సిద్ధం.హుస్నాబాద్ లో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ రాలేదు.బండి సంజయ్ గతంలో కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నాటి యంపి పొన్నం వద్దకు దొడ్డి దారిన వచ్చి పనులు చేయించుకున్నారు.మతం పేరుతో రాజకీయం చేసే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతుంటే బిజెపి నాయకులకు సిగ్గనిపించటం లేదా అని ప్రశ్నించారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు రహమతుస్సేన్ హైమద్ అలీ ఎస్ ఏ మోసిన్ రామిడి తిరుపతి ధర్నా సింగ్ బొబ్బిలి విక్టర్ కుంబాల రాజ్ కుమార్ ఆమీర్ సిరికొండ శివప్రసాద్ , గంగుల దిలీప్, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జిఓ ఉపాధ్యక్షుడు మౌలానా గుండెపోటుతో మృతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 20:- (నినాదం న్యూస్ )** మిర్యాలగూడ టీఎన్జిఓస్ (ఎన్ఎస్పీ)యూనిట్ ఉపాధ్యక్షులు షేక్ మౌలానా (48)శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన మిర్యాలగూడ నీటిపారుదలశాఖ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. టీఎన్జిఓస్ ఉద్యోగుల సమస్యలపై క్రియాశీలకంగా పని చేశారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన పార్థివదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఇఇ లక్ష్మణ్, ఏఇ అహ్మదుల్లా, టీఎన్జిఓస్ నాయకులు లక్ష్మణ్ చంద్రరెడ్డి, ఎండి ముబీన్, టీ.సైదులు గంగపుత్ర, జానీపాషా, నుశ్రత్ అలీ, ఆంజనేయులు, సుప్రింటెండెంట్ వెంకటరమయ్య, అజీముద్దీన్, కౌన్సిలర్ ఇలియాజ్ లు నివాళులర్పించారు. మాగ్రిబ్ నమాజ్ అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎలక్ట్రిక్ బైక్‌లో మంటలు
## పూర్తిగా దగ్ధమైన వాహనం




**మల్లాపూర్, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ప్రస్తుతం పెట్రోలు ధరలు ఆకాశానికి తాకడంతో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ బైకులకు ఆకర్షితులవుతున్నారు. అదే అలుసుగా కొన్ని కంపెనీలు నాణ్యత లేకుండా తయారీ చెయ్యడంతో మంటలు చెలరెగరం చూస్తున్నాం. అలాంటి ఘటనే మల్లాపూర్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఆర్ఎంపి మల్లేష్ మెడికల్ షాప్ ముందు పార్క్ చేసిన కొద్ది సమయానికి ఎలక్ట్రిక్ స్కూటర్లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మంటల్లో స్కూటర్ పూర్తిగా కాలిపోయింది. అధిక ఉష్ణోగ్రత ఉండటం ద్వారా వాహన దారులు అప్రమత్తంగా ఉండగలరు.

## బండికి జ్ఞానం విజ్ఞానం పరిజ్ఞానం ఏదీ లేదు

**-కాంగ్రెస్ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్ ):** బండి సంజయ్ కి లోకజ్ఞానం. విద్యా విజ్ఞానం.. విషయ పరిజ్ఞానంలో ఏ ఒకటి లేదని అటువంటి వ్యక్తిని నియోజకవర్గం మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తాడని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సమాయత్త సమావేశం ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన వేములవాడ నియోజకవర్గం కేంద్రంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ, బీఎస్ఆర్ అటావ్ తెలంగాణ బచావో నినాదంతో మూడు నెలల క్రితం గులాబీ పార్టీని బొంద పెట్టామని.. బిజెపి హటావో భారత్ బచావో నినాదాన్ని ముందు వేసుకొని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పార్టీని కూడా బొంద పెట్టాలని, తద్వారా రాహుల్ గాంధీని ప్రధాని చేసే బాధ్యత చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కొయ్య కాలుకు రైతులు నిప్పు పెట్టగా
## ప్రమాదవశాత్తు రైల్వే పట్టాల పైకి మంటలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** రైతులు తమ పంట పొలాలను కోసిన అనంతరం వరి కోయ్యలను తగలబెట్టే క్రమంలో నిప్పు రాజేసిన పొలాలలో మంటలు వేగంగా వ్యాపించి రైల్వే ట్రాక్ వరకు వ్యాపించాయని మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈనెల 20వ తేదీ శనివారం తెల్లవారుజామున కుక్కడం పరిసర గ్రామాల రైతులు తమ పొలాలను తిరిగి సేద్యం కోసం తయారు చేసుకునే క్రమంలో భాగంగా పంట చేలలో గల కొయ్య కాలు ను దగ్ధం చేసేందుకు నిప్పు పెట్టగా ఈ సంఘటన జరిగిందన్నారు. ఈ కారణంగా కుట్టడం మీదుగా వెళ్లే రైలును కొద్దిసేపు నిలిపి సంఘటన స్థలానికి రైల్వే పోలీసు చేరుకొని విచారం జరిపారు. ఈ మేరకు మిర్యాలగూడ డిఎస్పి కే రాజశేఖర్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు సాయంత్రం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సూపరింటెంట్ తారకేశ్వరరావు రైల్వే పోలీసు అధికారి పవన్ కుమార్ రెడ్డిలు కుక్కడం గ్రామ పరిసర ప్రాంత రైతులకు అవగాహన కల్పించారు. ఇలాంటి సందర్భాల్లో రైతులు స్వయంగా పర్యవేక్షించి ఇలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### రాబోయే పార్లమెంటు ఎన్నికలలో

# బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి





**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** అందరికీ అందుబాటులో ఉంటూ మల్కాజిగిరి ని అభివృద్ధి చేసి చూపిస్తామని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. చర్లపల్లి డివిజన్ చక్రిపురంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్ లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. మల్కాజిగిరి ప్రజలారా ఓటు వేసే ముందు, ఆలోచించి ఓటు వేయాలని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఇవ్వాలన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ మల్కాజిగిరిని అభివృద్ధి చేసి చూపిస్తామని, కారు గుర్తుకు ఓటు వేసి, అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి కనకరాజు గౌడ్, నాయకులు నెమూరి మహేష్ గౌడ్, నా రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, దప్పు గిరిబాబు, సారా అనిల్, కోళ నరేష్ గౌడ్, నరసింహ వంశరాజ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల వెంకటేష్ గౌడ్, చక్రి గౌడ్, రఘు గౌడ్, జై కృష్ణ, సంపత్ చారి, రాఘవరెడ్డి, అల్వా లక్ష్మారెడ్డి, జౌనుల ప్రభాకర్ రెడ్డి, పరశురాం గౌడ్, శ్రీశైలం, సాయిబాబాగౌడ్, నెమూరి సాయికిరణ్ గౌడ్, సీనియర్ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, వివిధ స్థానిక కాలనీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అభ్యర్థి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించండి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం భాజపా అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో శనివారం ఈటల రాజేందర్ కు మద్దత్తుగా కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, బిజెపికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగిరి అభివృద్ధి కొరకు, ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగరాజ్, సునీల్ యాదవ్, మహేందర్, ధర్మ తేజ, నిఖిలేష్, వినోద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత, భద్రత కోసం మోదీని మళ్లీ గెలిపించాలి

**మల్లెబోయిన అంజి యాదవ్**




**మునగాల,ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** బీజేపీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని ప్రజలంతా గమనిస్తున్నారని కోదాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, మునగాల మండల బిజెపి కోఆర్డినేటర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. శనివారం మునగాల మండల బిజెపి పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ...కాషాయ పార్టీ హయాంలో దేశ జీడీపీ పెరిగిందన్నారు. దేశ సమగ్రత, భద్రత కోసం అక్కడ మోదీని మళ్లీ గెలిపించాల్సిన అవసర ఉందని తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అనంతరం బిజెపి మునగాల మండల ఉపాధ్యక్షులుగా మండవ సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ వీరబాబు, ఓబీసీ అధ్యక్షులు బి మధు, పి కోటేష్, డి.సత్యం, బాదే అంజి, బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేము విలేకరులమంటూ తిరుగుతున్న గడ్డమిది వాసుపై కేసు

**అల్వాల్, ఏప్రిల్ 19 (నినాదం న్యూస్):** ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేము విలేకరులం అంటూ తిరుగుతున్న ముఠా పై పిర్యాదు అందినదని అల్వాల్ పోలీసులు తెలిపారు. శుక్రవారం అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిని అని చెప్పుకుంటూ అల్వాల్ తదితర ప్రాంతాలలో తిరుగుతున్న గడ్డమీది వాసు పై కేసు నమోదు చేశామని, అతనిపై విచారణ చేపట్టామని ఆల్వాల్ పోలీసులు పేర్కొన్నారు. అల్వాల్ మున్సిపల్ సర్కిల్లో ఆధారాలు లేకుండా అధికారుల మీద అవాస్త వమైన వార్తలు రాస్తూ, అధికారుల పైన ఓ విలేఖరి పైన ఎలాంటి ఆధారాలు లేకుండా వార్తలు రాయడంతో ప్రెస్ క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా పలు భవన నిర్మాణ దారులను బెది రిస్తూ.. అందిన కాడికి దోచుకుంటూ, ఏమి ఇవ్వని వారిని అధికారులకు ఫిర్యాదు చేస్తుమని బెదిరిస్తున్నాడు. ఇతనిపై పలు సెక్షన్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని అల్వాల్ పోలీసు వెల్లడించారు.

## నేడు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు

### -భాగ్యనగర్‌లో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట



**కారేపల్లి, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని భాగ్యనగర్ గ్రామంలో నేటి నుంచి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుండి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన, మూడు రోజులపాటు గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామదేవతల కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## కొత్తగూడెం అదనపు జిల్లా జడ్జి బదిలీ

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):**



**కొత్తగూడెం లీగల్::** తెలంగాణ ప్రభుత్వంఅన్ని జిల్లాలలో జిల్లా కోర్టులను ఏర్పాటు చేసిన క్రమంలో, అప్పటి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2022 సంవత్సరం జూన్ రెండున ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఏం శ్యామ్ శ్రీ నియమితులయ్యారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 46 మంది అదనపు జిల్లా జడ్లను బదిలీ చేశారు. ఈ క్రమంలో మొదటి అదనపు జిల్లా పనిచేసి పనిచేస్తున్న ఎం శ్యాం శ్రీ ని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ బదిలీ చేసినట్లుగా ఉత్తర్వులు అందాయి.

## అరుణోదయ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..



**పెనుబల్లి ఏప్రిల్ 24 ( నినాదం న్యూస్):** వి యం. బంజర అరుణోదయ మెరిట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. అరుణోదయ మెరిట్ స్కూల్ కరెస్పాండెంట్లు బి శంకర్, వి శ్రీనివాస్ లు కలసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు తమ విద్యా సంవత్సరంను పూర్తి చేసుకొని ఫస్ట్ క్లాస్ కు ప్రమోట్ ఆయన సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను విద్యార్థుల తల్లిదండ్రులకు సమక్షంలో మొట్టమొదటిసారిగా నిర్వహించారు. ఈ సంవత్సరంకు గాను అరుణోదయ మెరిట్ స్కూల్లో 70 మంది విద్యార్థులు ప్రీ ప్రైమరీ యుకేజి నుండి ఉత్తీర్ణత సాధించి ఫస్ట్ క్లాస్ కి అడుగుపెడుతున్నారని కరస్పాండెంట్ లు తెలిపారు. ఈ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# గడప గడపకు పంచ న్యాయాలకు ప్రజలనుండి విశేష స్పందన

**-ప్రజలు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారు**

**-సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 20(నినాదం న్యూస్):** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మార్కెట్ రోడ్డు లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి గడప గడపకు పంచ న్యాయాలు కార్యక్రమం ద్వారా పాద యాత్ర చేసుకుంటూ పంచ న్యాయాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాల పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తోందని నరేందర్ రెడ్డి అన్నారు.పది సంవత్సరాల బిజేపి పాలన పై ప్రజలు విసుగు చెందారని బండి సంజయ్ కుమార్ గత అయిదేళ్లలో ఏమీ చేయని అసమర్థ ఎంపిగా మిగిలి పోయాడని ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మునిగి పోయిన నావ అని బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందన్న విషయం ప్రజలలో ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.కేంద్రంలో కూడా ప్రజా పాలన రావలసిన అవసరం ఉందని చెప్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తూ మార్కెట్ రోడ్డు,ప్రధాన కూరగాయల మార్కెట్, గంజి రోడ్డు,అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యుడు దన్న సింగ్,అబ్దుల్ రహేమాన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్,కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య,దండి రవీందర్, లాయక్,షబానా మహమ్మద్,పెద్దిగారి తిరుపతి,అస్తపురం రమేష్,బషీర్,భారీ, ఊరడి లత,ముల్కల కవిత,జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, తిరుమల,పద్మ, సలిమొద్దున్, ఆమెర్,షేహెన్నా,మోసర్ల రాంరెడ్డి, శ్రీరాముల రమేష్,సతీష్ రావు,దీకొండ శేఖర్,కిరణ్ రెడ్డి, ఇమ్రాన్ అశ్రఫ్, ఖలీల్, ఆంజనేయులు,మాసుం ఖాన్,మామిడి సత్యనారాయణ రెడ్డి, కటకం కృష్ణ,జిలకర రమేష్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసదుద్దీన్ గెలుపు కోసం అమెరికాలో అహ్మద్ హుస్సేన్ ప్రచారం




**కరీంనగర్ ఏప్రిల్ 20 (నినాదం న్యూస్ ):** హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం అమెరికా లో ప్రచారం చేశారు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అమెరికాలోని చికాగో నగరంలోని ఆయేషా మస్జిద్ లో శుక్రవారం నమాజ్ అనంతరం గులాం అహ్మద్ ప్రవాస హైదరాబాదీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రవాస హైదరాబాదులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో గులాం అహ్మద్ హుస్సేన్ పర్యటించారు. హైదరాబాద్లో ఉన్న తమ బంధు, మిత్రులకు ఫోన్ ద్వారా ఎంఐఎం పార్టీకి ఓట్లు వేయమని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జుమా నమాజ్ లో ఆయేషా మస్జీదులో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థనలు దువా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను త్వరలో హైదరాబాద్ చేరుకుంటానని గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు 10 రోజులపాటు తమ అధినేత గెలుపు కోసం ఎవరికి వీలైనన్ని రోజులు వారు హైదరాబాద్ వచ్చి ప్రచారం చేయాలని కనీసం పది రోజులు పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొనాలని కరీంనగర్ నగరంతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ లను, కౌన్సిలర్లను, పార్టీ నగర, పట్టణ కమిటీల బాధ్యులను, ముఖ్య, కార్యకర్తలను, నాయకులను గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

### పార్లమెంట్ ఎన్నికలలో యువత, విద్యార్థులు

# ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 20 (నినాదం న్యూస్):** ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న యువత, విద్యార్థులు, చదువుకున్న వారు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ, కామినేని మెడికల్ కళాశాల సంయుక్తంగా శనివారం నార్కెట్ పల్లి లోని కామినెన్ మెడికల్ కాలేజీ సెమినార్ హాల్లో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో లోకసభ ఎన్నికలు ప్రారంభమయ్యాయనీ ఐదు దశలలో జరగనున్న ఎన్నికలలో ఇప్పటికే మొదటి దశ ఎన్నికలు జరిగాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ సూచించారు. ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులు, పేదలు ఓటింగ్ లో పాల్గొంటూ తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుంటున్నారనీ చెప్పారు. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంత మంది ఓటుకు దూరంగా వుండటం వల్ల ఓటింగ్ శాతం తక్కువ నమోదవుతున్నధని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్ లో తక్కువ ఓటింగ్ శాతం మాత్రమే పోల్ అవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజం నుంచి ప్రతి మనిషి ప్రతి ఫలం పొందుతున్నందున, ఓటింగ్ విషయంలో చదువుకున్న వారు, ఓటు వేయని వారు తమ వైఖరి మార్చుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు దీనిని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఓటింగ్ లో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అధికార యంత్రాంగం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ఓటర్లుగా మన వంతు భాధ్యత మనం నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలనీ సూచించారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి సీ-విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అక్రమాలపై పిర్యాదు చేయాలని కోరారు. జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుషార్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని చెప్పారు. నాయకులు అందరు ప్రజలకు సేవకులని చెప్పారు. మన రాజ్యాంగం సుప్రీం అని వివరించారు.ఎన్నికలలో వున్న కలుపును మహిళలు తమ ఓటు తో ఏరిపారేయాలనీ సూచించారు.

# వేసవిలో తాగునీటి ఇబ్బందులు రానివ్వద్దు

**-జడ్పీ సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 20(నినాదం న్యూస్)** ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో ఎక్కడ తాగునీటి ఇబ్బందులకు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రేమ్ కిరణ్ రెడ్డి ఆదేశించారు. మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో రైతు వేదిక సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది. మిషన్ భగీరథ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ కెనాల్ ఏరియా లో కూడా నీటి ఎద్దడి ఏర్పడిందని ఆయన తెలిపారు తాగునీటి ఎద్దడి నివారించేందుకు అత్యవసర నిధి కింద 13 కోట్లు విడుదల చేశామని ప్రతి ఎమ్మెల్యేకు 10 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో రైతుల పంపు చెట్లను లీజుకు తీసుకొని ప్రజలకు అందించాలని ఆయన సూచించారు. మిషన్ భగీరథ ద్వారా సకాలంలో అందించాలని మరమ్మతులుంటే వెంటనే చేయించుకోవాలని అన్నారు. వేసవిలో నిరంతంచేందుకు టైల్ పాంట్. ఉభయ సముద్రంలో పుష్కరంగా అని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులను త్వరితగతన వాటిని పూర్తి చేయాలని అన్నారు ప్రతి వ్యక్తికి 150 రోజులు పనులు కనిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని అదే విధంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిషనరీ వర్క్ లో 60 శాతం కూలీలు శాతం మిషనరీ తో పని చేసుకోవచ్చని ఆయన తెలిపారు అమ్మ బడి పనులను గుర్తించి దేశంలోనే పూర్తి చేయాలని అన్నారు. లక్షలు కలెక్టర్ అమ్మతో 25వేల వరకు ఎంపీడీవో అనుమతితో పనులు చేసుకోవాలని ఆయన సూచించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. చైర్మన్ తో పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు సమావేశంలో డి ఆర్ డి ఓ పిడి నవీన్ కుమార్ డిఎల్పిఓ రాఘవరావు ఎంపీడీవోలుశేషగిరి శర్మ. శారద. ఎంపీ ఓ పద్మ. ఏపీవో శైలజా దేవి తదితరులు ఉన్నారు.

## 24న మిర్యాలగూడలో

# కేసీఆర్ రోడ్డు షో విజయవంతం చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 20(నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పర్యటన ను విజయవంతం చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దామరచర్ల, అడవిదేవలపల్లి మండలాల ముఖ్యనాయకుల లో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తున్న అరాచకాలను, రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కేసీఆర్ కంకణబద్ధుడై ముందుకెళ్తున్నారు. దీనిలో భాగంగా ఈనెల 24న బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ప్రారంభం కానుంది.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బైరం సంపత్, మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పడిగపాటి పెదకోటి రెడ్డి, కొత్త మర్రెడ్డి, భీమా నాయక్, కుర్ర శ్రీను నాయక్, వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.